# హుషారుగా.. ఆడుదాం..





పుంగనూరు: ఏతూరులో క్రీడాకారులతో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ నారాయణ, పెద్దపంజాణి : క్రీడా పోటీల్లో తలపడుతున్న వాలీబాల్ జట్లు

కుప్పం : క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ సుధీర్

- పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజక వర్గాల్లో జోరుగా క్రీడాపోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

పుంగనూరు: గ్రామీణ క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా గొప్ప వేదికగా తయారైందని జిల్లా హార్టిక ల్చర్ ఆఫీసర్, పుంగనూరు ప్రత్యేకాధికారి మధు సూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఏతూరులో మండల స్థాయి పోటీలను ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డితో కలసి ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ నారాయణ, సచివాల యల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరె డ్డి, సుధాకర్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

**చౌడేపల్లెలో..**

చౌడేపల్లె: గ్రామ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్స హించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డిదేనని జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ రామమూర్తితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సింగిల్‌విండో చైర్మన్ రవిచం ద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, ఎంపీడీఓ సుధాకర్, ఎంఈఓ కేశవరెడ్డి, సర్పం చులు, ఎంపీటీసీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**సదుంలో..**

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎంపీపీ ఎంపీపీ యల్లప్ప ప్రారం భించి మాట్లాడారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు.



చౌడేపల్లె: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు

**పులిచెర్లలో..**

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల హైస్కూల్లో మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటలపోటీలను బుధ వారం సర్పంచ్ రాణెమ్మ ప్రారంభించారు. తొలిరోజు వాలీబాల్ పోటీలు నిర్వహించగా మం గళంపేట సచివాలయ పరిధిలోని టీమ్ విజేతగా నిలిచింది. జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, ఎం పీడీఓ రాజశేఖర్‌బాబు, ఎంఈఓలు సిద్ధరా మయ్య, తాతయ్య నాయకులు ప్రభాకర్, నాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**రొంపిచెర్లలో..**

రొంపిచెర్ల: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. పురుషుల విభాగం వాలీబాల్ సెమీఫైనల్స్‌లో గానుగచింత జట్టుపై రొంపి చెర్ల–1 జట్టు, మహిళల విభాగంలో బొమ్మయ్య గారిపల్లె జట్టుపై రొంపిచెర్ల జట్టు విజయం సాధిం చాయి. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేం ద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశే ఖర్, ఎంఈఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొ న్నారు.



సదుం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ వరప్రసాద్

**గంగవరంలో..**

గంగవరం: మూడు రోజులు పాటు నిర్వహించను న్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో తొలిరోజు బుధవా రం సాయిబాబా ఆలయ సమీపంలోని మైదానం , జీఎల్ఎస్ ఫారం జెడ్పీ హైస్కూల్‌లో ఆర్‌డబ్ల్యూ ఎస్ డీఈ రవికిరణ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీ నర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, స ర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి తది త రులు ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్ పోటీలు పురుషులు, మహిళలకు వేర్వేరుగా నిర్వ హించారు. మొత్తం 32 మ్యాచ్‌లు పూర్తి చేసుకు న్నాయి.



రొంపిచెర్ల: వాలీబాల్ ఆడుతున్న యువకులు

**హోరాహోరీగా వాలీబాల్ పోటీలు**

పెద్దపంజాణి: స్థానిక ఉన్నత పాఠశాలలో బుధ వారం వాలీబాల్ పోటీలలో 19 సచివాలయాల పరిధిలోని జట్లు తలపడ్డాయి. పురుషుల విభాగం లో చలమంగళం, మహిళల విభాగంలో కొళ త్తూరు జట్లు విజేతలుగా నిలిచాయి. అలాగే, బ్యాడ్మింటన్ పోటీల పురుషుల విభాగంలో కోగి లేరు, మహిళల విభాగంలో నాగిరెడ్డిపల్లె సచివా లయ జట్లు గెలుపొందాయి. తొలుత పోటీలను ఎంపీపీ ఎస్ రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఎంఈఓలు గోపాల్ రెడ్డి, తులసీరాం, పార్టీ మండల కన్వీనర్ బాగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పం చ్ అఖిల, పార్టీ నాయకులు జాఫర్, రెడ్డి బాషా, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వాలీబాల్ విజేత పాతురునత్తం**

బైరెడ్డిపల్లె: మండల స్థాయి వాలీబాల్ పోటీలు హోరా హోరీగా జరిగాయి. వివిధ సచివాల యాల్లో ఎంపికైన 36 టీములు తలపడ్డాయి. విజేతగా పాతురునత్తం జట్టు గెలుపొందింది. ఈ పోటీలను ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ప్రారంభిం చారు. ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, పీఈటీలు పాల్గొన్నారు.

**వి.కోటలో..**

వి.కోట: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదా నంలో బుధవారం వాలీబాల్ పోటీలను జిల్లా సాంఘిక సంక్షేమ, సామాజిక సేవ సలహా దారుడు అమరనాథ్ ప్రారంభించారు. వైస్ ఎం పీపీ తమీమ్‌ఖాన్, ఎంపీడీఓ మహమ్మద్‌రఫీ, ఎం ఈఓ చంద్రశేఖర్, వార్డు మెంబరు కుమారరాజా, మండల మహిళా అధ్యక్షురాలు శశికళ, సచివా లయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**కుప్పంలో..**

కుప్పం: మండలంలోని వడ్డిపల్లె మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ప్రారం భించి మాట్లాడారు. ఈ పోటీలు యువతలో నూతనోత్సాహం నింపాయని అన్నారు. కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె: వాలీబాల్ విజేతలతో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప



వి.కోట: వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



పులిచెర్ల : క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాణెమ్మ

## క్లుప్తంగా

### విద్యార్థులకు బహుమతులు ప్రదానం



రొంపిచెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరి త్రపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో విజేతలకు తహసీల్దార్ అమర్‌నాథ్ బుధవారం బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశా లలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్ర హాన్ని ప్రభుత్వం ఈ నెల 19న ఆవిష్కరించ నున్న నేపథ్యంలో ఈ పోటీలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఇందిర, శ్రీనివా సులు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, సీఆర్ పీలు అనసూయ, కిరణ్, రాజేంద్ర, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

### దళితులకు అండగా ప్రభుత్వం



సదుం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దళితులకు అం డగా ఉంటోందని ఎంపీపీ ఎల్లప్ప, పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి తెలిపారు. ఈనెల 19న ప్రభుత్వం అంబేడ్కర్ స్మృతి వనాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో స్థా నిక అంబేడ్కర్ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అ ర్పించారు. ఎంపీడీఓ వరప్రసాద్, సర్పంచ్ ఉషా రాణి, ఉపసర్పంచ్ బాబురెడ్డి, సీహెచ్‌సీ అభివృ ద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఆంజనేయులు, రామ చంద్రయ్య, సీతాపతి, గిరిబాబు పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీలు

పలమనేరు: సామాజిక సమత సంకల్ప యాత్రలో భాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు డాక్టర్ అంబే డ్కర్‌పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వ హించారు. ఈ పోటీల్లో జెడ్పీహెచ్ఎస్ బాలికలు వర్ష, ముస్కాన్, భావన, లోహిత్‌రెడ్డి, కిరణ్ బాబు, ముస్కాన్ గెలుపొందినట్టు ఎంఈఓ లీలా రాణి తెలిపారు. హెచ్‌ఎంలు షంషీర్‌ఖాన్, ఈశ్వరప్రసాద్, నేతాజి తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

వి.కోట: మండలంలోని చింతమాకులపల్లె గ్రామ సచివాలయంలో ఎంపీపీ ఎంపీపీ యువరాజు ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అన్ని గ్రామ సచివాలయ పరిధిలో సామాజిక సమత సంకల్ప కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. అనంతరం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ రామచం ద్రప్ప, రమేష్, నాగరాజు, వెంకటేష్, సచివా లయ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మురుగునీటి కాలువలు ఏర్పాటు

బైరెడ్డిపల్లె: మండలంలోని చీలంపల్లెలో మురుగు నీటి కాలువల నిర్మాణ పనులను ఎంపీపీ మొగ సాల రెడ్డెప్ప బుధవారం పరిశీలించారు. ఇటీవల గ్రామస్తుల వినతిపై ఎమ్మెల్యే వెంకటేగౌడ స్పం దించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకు న్నారు.

### పోలింగ్ కేంద్రాల తనిఖీ

పుంగనూరు: నియోజకవర్గంలోని పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను జెడ్పి సీఈఓ ప్రభాకర్‌రెడ్డి బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయల కల్పనకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పలమనేరులో కార్మికశాఖ..**

పలమనేరు: పట్టణంలోని పలు మెకానిక్ షెడ్లు, హోటళ్లు, స్వీట్‌షాపులు మొదలైన వాటిల్లో అసిస్టెంట్ లేబరాఫీసర్ మధుబాబు రెండ్రోజులుగా తనిఖీలు చేశారు. నిబం ధనలు ఉల్లంఘించిన దుకాణాలకు జరిమానా తప్పదని హెచ్చరించారు.

### హిందీ భాషా దినోత్సవం

పుంగనూరు: పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ హిందీ భాష దినోత్స వాన్ని బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హిందీ అధ్యాపకు రాలు స్రవంతి మాట్లాడారు.

### రెచ్చగొట్టేలా మాట్లాడకండి

పుంగనూరు: సమాజంలోని ముస్లిం పెద్దలు రెచ్చగొట్టేలా మాట్లాడరాదని రాష్ట్ర మైనారిటీ మోర్చ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ హితవు పలికారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రామమందిరాన్ని కూల్చివేస్తాం. ముస్లింలదే భవిష్యత్తు అని ఆల్ ఇండియా ఇమామ్ అసోసియేషన్ చైర్మన్ మౌలానా సాజిద్ రషీద్ మాట్లాడటం సరి కాదని ఖండించారు.

### రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక

పలమనేరు: ఢిల్లీలో ఈనెల 26న జరిగే ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు స్థానిక వజ్రచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశా లకు చెందిన బీకామ్ సెకండియర్ విద్యార్థి ఇళవరసన్ ఎంపికైనట్టు కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ బాలాజీ తెలిపారు. ఇళవరసన్ ఇటీ వల సికింద్రాబాద్‌లో జరిగిన ప్రీ రిపబ్లిక్ క్యాంపులో ప్రతిభ చూపడంతో గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొనేందుకు 35 ఆంధ్రా బెటాలియన్ తరపున ఎంపికైనట్టు తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ విజయశేఖరం అతడిని అభినం దించారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: మండలంలో జరుగుతున్న వివిధ అభి వృద్ధి పనులపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ సమీక్షించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరైన పను లను వెంటనే పూర్తి చేయాలని, పూర్తి కావొచ్చిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. దళిత నాయకుల వినతిపై స్పందిస్తూ, అంబేడ్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి, విగ్రహ ఏర్పాటుకు కలెక్టర్‌తో మాట్లాడి స్థలం కేటాయించేం దుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనం తరం వైఎస్సార్‌సీపీ నాయకుడు దాసనంపల్లి వెంకట రమణా రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీ టీసీ సుష్మకీర్తి, ఎంపీపీ రెడ్డెప్ప, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, అంజమ్మ, పార్టీ కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మాజీ సంగల్ విండో చైర్మన్ శం కరప్ప కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

**ఎలిఫెంట్ ట్రాకర్లకు యూనిఫాం పంపిణీ**

పలమనేరు: కౌండిన్య అభయారణ్యంలో ఏనుగుల కట్టడిలో ఎలిఫెంట్ ట్రాకర్ల పాత్ర కీలకమైందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. అటవీ శాఖ వారికి మంజూరు చేసిన నూతన యూనిఫామ్‌ను బుధవారం ఎమ్మెల్యే తన నివాసంలో ట్రాకర్లకు పం పిణీ చేసి మాట్లాడారు. ప్రాణాలతో పోరాటం చేస్తూ ఏనుగులను కట్టడి చేస్తున్న సిబ్బందికి ఈ ప్రాంత ప్ర జలు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమం లో ఎఫ్‌ఆర్వో శివన్న, ఎఫ్ఎస్వోలు సుకుమార్, రమే ష్, డీఆర్వో వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీని గెలిపిద్దాం

రామకుప్పం: రానున్న ఎన్నికల్లో కుప్పంలో వైఎ స్సార్ సీపీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ కోరారు. మండలం లోని ముద్దనపల్లె పంచాయతీలో బుధవారం ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలకు సారె అందజేసి మాట్లాడారు. నియోజక వర్గ ప్రజలకు తమ కుటుంబం అందుబాటులో ఉందని, భరత్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ సికిందర్, ఎం పీటీసీ సభ్యుడు మంజునాథ్, యువజన మండల అధ్యక్షుడు యశ్వంత్‌రెడ్డి, నేతలు ఏ.ఆర్ మంజు నాథ్, దినేష్, గంగాధరం, సుధాకర్ పాల్గొన్నారు.



మహిళకు పసుపు, కుంకుమ, చీర ఇస్తున్న దుర్గ

## సర్పంచ్‌కు నివాళి

కుప్పం రూరల్: మండలంలోని అడవిబూదుగూరు సర్పంచ్ మధుబాలకు బుధవారం అశ్రునయనా లతో అంత్యక్రియలు నిర్వహించారు. మంగళ వారం ఆమె మృతి చెందడం విదితమే. ఆమె మృ తదేహానికి చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. మధుబాల కుటుంబానికి పార్టీ, తాను అన్ని విధాలా అండగా ఉంటామని భరత్ చెప్పారు.

**అంత్యక్రియలకు ఆర్థికసాయం**

దాసేగానూరు పంచాయతీకి చెందిన వైఎస్సార్ సీపీ మద్దతుదారు అబ్బయప్ప (67) అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ పార్టీ నాయకుల ద్వారా అంత్యక్రి యల నిమిత్తం రూ.10వేలను అందజేశారు.



మధుబాల మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకుల

## వైద్యానికి పెద్దపీట

పలమనేరు: వైద్యానికి పెద్దపీట వేసిన ఘనత వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందని పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా అన్నారు. మున్సిపాలిటీలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష2 కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్త ఆరోగ్యశ్రీకార్డులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ గుల్జార్, కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న సుధా

## నైపుణ్యం పెంపునకు ప్రత్యేక శిక్షణ

గంగవరం: జర్మనీ అకాడమీ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేష న్(డిఎడిబి) సంయుక్త ఆధ్వర్యంలో 5–జి కమ్యూనికే షన్ టెక్నాలజి అనే అంశంపై మదర్‌థెరిసా ఇంజినీరిం గ్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు కళా శాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. బుధ వారం దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.



ఏపీఎస్ఎస్‌డీసితో ఒప్పందం కుదుర్చుకుంటున్న మదర్‌థెరిసా కళాశాల యాజమాన్యం


## ఎస్టీయూ నూతన కార్యవర్గం




బాబురెడ్డి, గురుప్రసాద్

పెద్దపంజాణి: ఎస్టీయూ మండల శాఖ నూతన కార్య వర్గాన్ని బుధవారం మండలంలోని శ్రీరామాపురం ఎంపీపీ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గురుప్రసాద్, ఆర్థిక కార్యద ర్శిగా శివప్రకాష్ బాబు, మండల సీపీఎస్ కన్వీన ర్‌గా హరీష్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్‌గా బాలా జీ, మహిళా కన్వీనర్‌గా స్వర్ణకుమారి, జిల్లా కౌన్సి లర్‌గా జయరామప్ప ఎంపికయ్యారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు గంటామోహన్, జిల్లా అధ్యక్షులు దేవరాజురెడ్డి, మాజీ అధ్యక్షుడు కడియాల మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు



చౌడేపల్లె: స్థానిక బజారు వీధిలోని శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో బుధ వారం హుండీ కానుకల లెక్కింపులో రూ.1,36,570 సమకూరిందని ఈఓ కమలాకర్ తెలిపారు. నాలుగు నెలలకు సంబంధించి లభిం చిన ఈ ఆదాయమిదని ఆయన చెప్పారు.

## నియామకం



పుంగనూరు: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం రాష్ట్ర డైరెక్టర్‌గా ముత్తంశెట్టి విశ్వనా థంను నియమిస్తూ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు పంపారు. మరో పర్యాయం ఆయన్ను నియమించడం విశేషం. ఆయన్ను పలువురు అభినందించారు.

## వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి

చౌడేపల్లె: కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులం దరికీ సంక్షేమ ఫలాలు అందజేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లోనూ ప్రజలందరూ ఆశీర్వదించాలని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ అంజిబాబు కోరారు. బుధవారం ఎంపీపీ రామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజుతో కలిసి పరికిదొన, కొండామర్రి, వెంగళపల్లెలో గ్రామ పంచాయతీల్లో మహిళా సంఘాల సభ్యు లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సర్పంచులు జయసుధమ్మ, లక్ష్మీ దేవమ్మ, నాగరత్న, ఎంపీటీసీ శ్రీరాములు తదిత రులు పాల్గొన్నారు.

## ఫెడరల్ బ్యాంకు ప్రారంభం

పలమనేరు: పట్టణంలో ఫెడరల్ బ్యాంకు సేవలు బుధవారం నుంచి ప్రారంభించినట్టు బ్రాంచి మేనేజర్ మహేంద్రాచారి తెలిపారు. బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా హెడ్ స్వాతిప్రియ, మదర్‌థెరీసా కళాశాలల చైర్మన్ ఎం ఆర్ సునీల్, రమేష్‌బాబు, గాలిసుబ్రమణ్యం నాయుడు తదితరులు హాజరైనట్టు చెప్పారు.

## ఉద్యానవన అధికారిని చూడతరమా?

- రైతులకు అందుబాటులో లేరని ఎంపీపీ ఆగ్రహం

రొంపిచెర్ల: మండలంలోని రైతులకు ఉద్యానవన శాఖాధికారిణి సంతోషికుమారి అందుబాటులో ఉండడం లేదని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరి షత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమా వేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి ఎంపీపీ మాట్లాడారు. పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నా సంబంధిత అధికారులు అం దుబాటులో లేకపోవడంతో అవి రైతుల దరికి చేరడం లేదని మండిపడ్డారు. ఉద్యానవన శాఖాధికారి మండలంలో పర్యటించడం లేదని, ఆమెపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. ఇదలా ఉంచితే, త్వరలోనే రొంపిచెర్ల ఆదర్శ పాఠ శాల భవనాలను ప్రారంభిస్తామన్నారు. ట్రాన్స్‌కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ ఎక్కువైందని, రాత్రి పూట పొలాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా సం చరిస్తున్న పక్షంలో వారిపై నిఘా ఉంచాలన్నారు. రూ.14 కోట్లతో నాలుగు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, 9 గంటలు త్రీ ఫేజ్‌లో విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీలలో వీధి దీపాలు, తాగునీటి మోటార్లకు 24 గంటలూ కరెం టు సరఫరా ఇస్తున్నామని, కరెంటు వృథా కాకుం డా చూడాలని కోరారు. నాలుగేళ్లలో 250 విద్యుత్ కనెక్షన్లను రైతులకు ఉచితంగా మంజూరు చేశామ ని, దీనికి ప్రభుత్వం రూ.5 కోట్లను భరించిం దన్నారు. ఏపీఎం బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే 523 స్వయం సహాయక సంఘాల సభ్యు లకు వైఎస్సార్ ఆసరా పథకం కింద రూ. 5 కోట్లను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేస్తుందన్నారు. అలాగే సభ్యులకు రూ.28 కోట్ల బ్యాంకు రుణాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, తహసీ ల్దార్ అమరనాథ్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీ టీసీలు సిరాజున్నీసా, రమణమ్మ, సర్పంచులు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, ప్రసాద్‌నాయుడు, అన్సర్ బాషా, పీహెచ్‌సీ డాక్టర్ వినయ్, ఎంఈఓ శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తంరెడ్డి

## 'సంక్రాంతి కానుక' పంపిణీ

చౌడేపల్లె: మండలంలోని చారాల, శెట్టిపేట పం చాయతీ పరిధిలోని పంజాణివారిపల్లె, చారాల కుర ప్పల్లె, యర్రప్పల్లె తదితర గ్రామాల ప్రజలకు సం క్రాంతి పండుగకు కానుకగా జెడ్పీటీసీ సభ్యుడు ఎన్. దామోదరరాజు బుధవారం కొత్త బట్టలను పంపిణీ చేశారు. పంజాణివారిపల్లెలో ఆయన స్వగృహంలో సుమారు 150 మంది సమావేశమ య్యారు. ప్రతి ఇంటిలోని దంపతులకు జత చొప్పున కొత్త బట్టలు అందజేయడం పదేళ్లుగా ఆనవాయితీగా వస్తోందన్నారు. కొత్త బట్టలను అందుకున్న మహిళలు జెడ్పీటీసీ కుటుంబానికి ఎప్పుడూ రుణపడి ఉంటామని, తమ గ్రామానికి ఏ కష్టమొచ్చినా ఆయన ఆదుకుంటున్నారని గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ శ్రీరాములు, ప్రసాద్‌బాబు, రఘుస్వామి, రమణ తదితరులు పాల్గొన్నారు.



పంజాణివారిపల్లెలో సంక్రాంతి కానుక అందుకున్న వారితో జెడ్పీటీసీ దామోదరరాజు

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



కుప్పం: ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో..

కుప్పం: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎం ఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముందస్తు సంబంరాలు నిర్వహించారు. విద్యార్థి నులు రంగురంగుల ముగ్గులను ఆకర్షణీయంగా వేశారు. సంప్రదాయబద్ధ వస్త్రధారణలో వేడుకలు నిర్వహించి పొంగళ్లు పెట్టారు.

**కోలాహలంగా ముగ్గుల పోటీలు**

బైరెడ్డిపల్లె: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధ వారం కళాతరంగిణి సంస్థ స్థానిక ప్రాథమిక పాఠ శాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించిం ది. పలువురు విద్యార్థులు, మహిళలు ఉత్సాహం గా పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. విజేతలకు ఎంఈఓలు సాయిలీల, సుబ్రమణ్యం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కళాతరంగిణి వ్యవ స్థాపకులు రాజేష్‌బాబు పాల్గొన్నారు.

**పుంగనూరులో..**

పుంగనూరు: పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో సంక్రాంతి ముందస్తు సంబరాలు బుధవారం స్కూల్ డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని విద్యా ర్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేత లకు బహుమతులు అందజేశారు. పొంగళ్లు పెట్టారు. చిట్లాకుప్ప వెలిగించారు. గొబ్బెమ్మలు పెట్టి గొబ్బియాలో...గొబ్బియాలో అంటూ పాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె : ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ సాయిలీల



పుంగనూరు: రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో ముగ్గుల పోటీలు